




# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 25-08-2023 సంపుటి : 05 సంచిక : 01 పేజీలు : 8 వెల : రూ 3-00


## కర్నూలు జిల్లా వ్యాప్తంగా 5305 మంది లబ్ధిదారులకు 6.75 కోట్ల రూపాయిలు జమ....

కర్నూలు ప్రతినిధి ఆగస్టు 24, (విభారే న్యూస్. జిల్లాలో వివిధ సంక్షేమ పథకాల క్రింద అర్హులై ఉండి సంక్షేమ పథకాల లబ్ధి పొందని 5,305 మంది లబ్ధిదారులకు ద్వైవార్షిక 4వ విడత నగదు మంజూరు ద్వారా రూ. 6.75కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి నవరత్నాలు ద్వైవార్షిక 4వ విడత నగదు పంపిణీలో భాగంగా అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని రాష్ట్రంలోని 2,62,169 మంది లబ్ధిదారలకు రూ.216.33 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయు ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టరు సంజీవ్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కోడుమూరు శాసనసభ్యులు

# అర్హులైన వారందరికీ పథకాల ఫలాలు

**వివిధ పథకాల కింద బటన్ నొక్కి నగదు బదిలీ**
**ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే లక్ష్యం**
**సిఎం జగన్ స్పష్టీకరణ**



అమరావతి,ఆగస్ట్24( అధికారం అంటే అజమాయిషీ కాదని, ప్రజల పట్ల మమకారం చూడపం అని సిఎం జగన్ వివరించారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా పథకాలు అందజేస్తున్నామని అన్నారు. ఏ కారణం చేతనైనా పథకాలు లబ్ది అందని వారికి కూడా అందజేస్తున్నామన్నారు. అందుకే అర్హులను గుర్తించి కొత్త పించన్లు, బియ్యం, ఆరోగ్య శ్రీ కార్డులు అందజేస్తున్నామని స్పష్టం చేశారు. ఇలా పించన్ల సంఖ్య మొత్తం 64 లక్షల 27 వేలకు చేరుకుందన్నారు. గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలుగా ఉన్న పింఛన్ ను 2750 రూపాయలకి చేర్చిందన్నారు. జగనన్న చేదోడు ద్వారా 43 వేల 131 మందికి సాయం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే సీఎం వైఎస్ జగన్ లక్ష్యంగా చేసుకున్నారు. ఈక్రమంలోనే అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ది పొందని వారికి.. ఆయా పథకాలు అందించిన నెలలోపు గ్రామ,వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. వెరిఫికేషన్ అనంతరం అర్హులైన వారికి ఆరు నెలల్లో లబ్ది పొందేలా చర్యలు తీసుకుంటు న్నారు. ముఖ్యంగా అర్హులను జల్లెడ పడుతూ మరీ లబ్ది చేకూరుస్తు న్నారు. డిసెంబర్ 2022 నుంచి జూలై 2023 వరకు వివిధ పథకాలకు అర్హులైన 2,62,169 మందికి రూ.216.34 కోట్లను సీఎం జగన్ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. గురువారం రోజు క్యాంపు కార్యాలయ ంలో ఆ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగా అర్హత పొందిన మరో లక్షఆ 49 వేల 875 మందికి పెన్షన్లు, 4 327 మందికి ఆరోగ్య శ్రీ కార్డులు, 2 లక్షల 312 మందికి రేషన్ కార్డులు, 12 వేల 69 మందికి ఇళ్ల పట్టాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అందించింది. అర్హులు మిస్ కాకూడదన్న తపనతో....దేవుని దయతో మరో మంచి కార్యక్రమానికి ఇక్కడ నుంచి శ్రీకారం చుడుతున్నాం. ఇంటింటా, మనిషి, మనిషికీ మంచి చేస్తున్న ప్రభుత్వం, అలా మంచి జరగాలని తాపత్రయపడు తున్న ప్రభుత్వం మనది. ఎక్కడా లంచాలకు తావులేకుండా, వివక్షకు ఏమాత్రం చోటు ఇవ్వకుండా, కులం, మతం, ప్రాంతం చూడకుండూ.. చివరికి ఏ రాజకీయ పార్టీ అన్న ప్రస్తావన చూడకుండా.. అర్హత ఉంటే కచ్చితంగా అందించాలన్నదే తమ నిర్ణయమని సిఎం జగన్ అన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా కురువ నరసింహులు



కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 24 విభారే న్యూస్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పెద్దకడబూరు మండల కేంద్ర కాంగ్రెస్ నాయకుడు కురువ నరసింహులు నీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గౌ. శ్రీ గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం. సుధాకర్ బాబు నియమించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కురువ నరసింహులు గారికి సుధాకర్ బాబు పార్టీ కండువా వేసి ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం నరసింహులు గారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో నాకు పదవి ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు కి, మంత్రాలయం ఇన్చార్జి కే బాబురావు కి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తామని జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేసి రాబోవు ఎన్నికలలో రాహుల్ గాంధీ నీప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ గుప్తా మంత్రాలయం ఇంచార్జ్ కె బాబురావు, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు యం నాగమధు యాదవ్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి హెచ్ బజారన్న మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల డిసిసి కార్యదర్శి లాజరస్ కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం పెద్దకడబూరు కాంగ్రెస్ నాయకులు నాగరాజు, బొగ్గుల పరమేష్, తిక్కయ్య, జోసెఫ్ మొదలగు వారు పాల్గొన్నారు

## ద్వైవార్షిక నగదు జిల్లాలో 7,216 మంది లబ్ధిదారులకు రు.8.30 కోట్ల జమ : జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24 విభారె న్యూస్ :-నవరత్నాలు ద్వారా వివిధ సంక్షేమపథకాలకు సంబంధించి డిసెంబరు 2022 నుంచి జూలై 2023 వరకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ది పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాల కింద అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ది పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ చేశామన్నారు. ఇందులో వైయస్సార్ ఆసరా కింద 32 స్వయం సహాయక సంఘాలకు చెందిన 313 మంది లబ్ధిదారులకు 52.04 లక్షలు, జగనన్న వసతి దీవెన పథకం కింద 1,295 మంది లబ్ధిదారులకు రూ.1.17 కోట్లు, జగనన్న విద్యా దీవెన పథకం కింద 1,470 మంది లబ్ధిదారులకు రూ. 2.17 కోట్లు, అమ్మఒడి కార్యక్రమం కింద 629 మంది లబ్ధిదారులకు రూ.81.77 లక్షలు, జగనన్న చేదోడు కార్యక్రమం కింద 2,471 మంది లబ్ధిదారులకు రూ.2.47 కోట్లు, ఈ బీసీ నేస్తం కింద 337 మంది లబ్ధిదారులకు రూ.50.55 లక్షలు, వైయస్సార్ నేతన్న నేస్తం పథకం కింద 15 మంది లబ్ధిదారులకు రూ.3.60 లక్షలు, వైయస్సార్ రైతు భరోసా కింద కింద 686 మంది లబ్ధిదారులకు 59.37 లక్షలు వెరసి మొత్తం రు. 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ చేశామని కలెక్టర్ వివరించారు.ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తోన్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా ఇచ్చి మరీ ఏడాదికి రెండు పర్యాయాలు ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్, హస్తకళల డైరెక్టర్ తదితరులు అర్హులైన లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

## కలెక్టరేట్లో జేకేసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24 విభారె న్యూస్ :- జగనన్నకు చెబుదాం - స్పందన ఫిర్యాదుల సత్వర పరిష్కారం కోసం కలెక్టరేట్లో జేకేసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంబిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ కారిడార్ లో జేకేసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అన్ని శాఖల స్పందన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి సంబంధించి మానిటరింగ్ చేసేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. స్పందన ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని 24 గంటల లోపల స్పందన పోర్టల్ లో పరిశీలించి నిర్ణీతకాల పరిమితిలోగా పరిష్కరించేందుకు వీలుగా సంబంధిత అధికారులతో మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన పనులు.. పురోగతి అంశాలు, జగనన్నకు చెబుదాం - స్పందన పరిష్కారాలపై ప్రజల సంతృప్తి, అసంతృప్తులు, జిల్లాలో చేపడుతున్న వివిధ రకాల సర్వేలు తదితర అంశాలపై సమాచారాన్ని సేకరించినందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ దోహదపడుతుందన్నారు ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అడిషనల్ కోఆర్డినేటర్లు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది తదితరులు నిత్యం పర్యవేక్షిస్తుంటారని కలెక్టర్ వివరించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఓవరాల్ ఇన్చార్జిగా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఎం సీఈఓ వ్యవహరిస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## అమీర్ హైదర్ ఖాన్ నగర్ (48వ వార్డు) పేదలకు ఇళ్ల పట్టాలు, ఇంటి పన్ను, రోడ్లు, మురికి కాలువలు, మంచినీటి కుళాయిలు వేయాలి.



కర్నూలు, ఆగస్టు 24 విభారె న్యూస్ : కర్నూల్ నగరంలోని 48 వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్ లో గురువారం రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన నగర మేయర్ బి.వై. రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ లను సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ నగర్ కార్యదర్శి ఎం. రాజశేఖర్ కలిసి వినతి పత్రం ఇచ్చారు.పేద ప్రజలు గుడిసెలు వేసుకొని గత 20 సంవత్సరాల నుండి అక్కడే జీవనం సాగిస్తున్నారు. వారికి రోడ్లు లేవు, మురికి కాలువలు, మంచినీటి సౌకర్యం లేవు అమృత పథకం కింద మంచినీళ్ల పైప్ లైన్లు వేశారు అయితే నీళ్లు సరిగా రావట్లేదు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కొందరికి పేర్లు లేకుండా ఇంటి పన్ను వేశారు. చిన్నపాటి వర్షం వచ్చిన కాలనీలో రోడ్లన్నీ బురదమయమై నడవడానికి కూడా సాధ్యం కాని పరిస్థితి ఏర్పడుతున్నది. కావున తమరు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పించి పట్టాలు ఇప్పించగలరని కర్నూలు ఎమ్మెల్యే శ్రీ ఎంఏ ఆఫీస్ ఖాన్ కర్నూల్ నగర మేయర్ రామయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు మహబూబ్ బాషా మహిళా సంఘం నాయకురాలు షానాజ్ స్థానిక నాయకులు స్థానిక నాయకులు నాగేంద్ర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 25-08-2023

## ఖగోళ విజ్ఞానాన్ని అధ్యయనం చేయాలి !

భారతీయ పురాణాలు, ఇతిహాసాలు, జ్యోతిష్య శాస్త్రాలు, వేదాల్లో అనేకమైన ప్రపంచ బౌగోళిక, ఖగోళ శాస్త్ర రహస్యాలు దాగివున్నాయి. వాటిని వెలికి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. తాజాగా చంద్రయాన్‌తో ఈ అవసరం గుర్తించాలి. జ్యోతిష్య,గణిత శాస్త్రాల్లో ఉన్నరహస్యాలను శోధించాల్సి ఉంది. చంద్రయాన్‌తో భారత శాస్త్రవేత్తలు అద్భుత విజయం సాధించారు. చంద్రయాన్-2 వైఫల్యంతో శాస్త్రేవేత్తలు కసిగా పనిచేసి విజయ తీరాలకు చేరారు. ఇది ఆషామాషీగా జరగలేదని గుర్తించాలి. ఎంతో సమర్థతతో పనిచేశారు. ఓపికతో పనిచేశారు. అందుకే విజయం సాధించారు. భారత్‌కు చందమామను చేరువ చేశారు. త్వరలోనే మానవులను కూడా పంపే ప్రయత్నాల్లో భారత శాస్త్రవేత్తలు విజయం సాధిస్తా రనడంలో సందేహం లేదు. ఇంత క్లిష్టతరమైన యాత్రను సులువుగా పూర్తి చేసినట్లుగా గతంలో అమెరికా ప్రకటించుకోవడం ప్రపంచాన్నిమోసం చేయడమే. 60వ దశకంలో అమెరికా చంద్రుడిపై కాలు మోపినట్లు ప్రకటించుకుంది. ఆ తరవాత అడుగు కూడా పడలేదు. దీనికి కారణాలు చెప్పాలి. ప్రపంచానికి అమెరికా సంజాయిషీ ఇచ్చుకోవాలి. ఇకపోతే భారతీయ సంస్కృతితో చందమామకు విడదీయరాని బంధం ఉంది. చందమామ రావే.. జాబిల్లి రావే.. కొండెక్కి రావే..కోటిపూలు తేవే.. అని పాడుతూ..ఆకాశంలోని చందమామ ను చూపిస్తూ.. ప్రతి అమ్మా తన బిడ్డకుగోరుముద్దలు తినిపిస్తుంది. మానవ చరిత్ర యావత్తు చంద్రుడికి, భూమికి మధ్య విడదీయరాని సంబంధం కొనసాగుతూనే ఉంది. చంద్రుడి ఆకర్షణ శక్తి కారణంగా భూమి మీద సముద్రాలలో ఆటుపోట్లు ఏర్పడుతుంటాయి. అలలు ఎగసిపడుతుంటాయి.అంతేకాదు, భూమిపై అనేక నిశాచర జీవజాతుల మనుగడ చంద్రుడి వెన్నెలలోనే. అనేక నాగరికతలు చాంద్రమానం ఆధారంగానే పంచాంగాలను రచిస్తున్నాయి. భూమిపై జీవం ఏర్పడడానికి కావాల్సిన పరిస్థితులు ఉండడం కూడా చంద్రుడి వల్లే సాధ్యమైందంటాయి కొన్ని సిద్ధాంతాలు. వివిధ వాతావరణ వ్యవస్థలు జీవంపై ప్రభావం చూపడానికి కూడా భూమి చుట్టూ చంద్రుడి అసాధారణ కక్ష్యే కారణమన్న వాదనలు ఉన్నాయి... సాధారణంగా చంద్రుడిని చందమామ అని పిలుస్తూ ఉంటారు. రాత్రి దర్శనం ఇచ్చే చందమామను మనకు, మనసుకు దగ్గరి వాడిగా చెప్తూ ఉంటారు. అసలు చంద్రుడు మామ ఎలా అయ్యాడు? చంద్రుడిని మామ అని పిలవటం వెనుక కారణం ఏమిటి? అనేది చాలా మందికి కలిగే ఒక సందేహం. చాలామందికి చంద్రుడిని చందమామ ఎందుకు అంటారో తెలీదు. అన్నా అనో.. బాబాయ్ అనో ఎందుకు పిలవరు? వంటి సందేహాలు మాత్రం కలుగుతాయి. ఆ సందేహాలను నివృత్తి చెయ్యాలన్నా అసలు చందమామ కథ తెలియాలి. చంద్రుడిని మామా అని పిలవడానికి అనేక కారణాలున్నాయి. పౌరాణిక, భౌగోళిక, మతపరమైన కారణాల వల్ల చంద్రుడిని చందమామ అనే పిలుస్తాము.చంద్రుడిని లక్ష్మీదేవి సోదరుడిగా భావిస్తారు. లక్ష్మీదేవిని మనమందరం అమ్మగా భావిస్తాం.. కాబట్టి అమ్మకు సోదరుడైన చంద్రుడు మనకు మామ అవుతాడు. అందుకే మనం చంద్రుడిని చందమామ అని పిలుస్తున్నాం అని చెబుతున్నారు. ఇది పౌరాణిక, మతపరమైన కారణం. ఇంకా భౌగోళిక కారణాలు కూడా ఉన్నాయి. అంతేకాదు భౌగోళికంగా భూమికి ఏకైక ఉపగ్రహం చంద్రుడు. చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతూ ఉంటాడు. సహజంగా సోదరీ, సోదరుల మధ్య ఒకరి చుట్టూ ఒకరి తిరిగే అవినాభావ సంబంధం ఉంటుంది. భూమిని మనమందరం అమ్మ భావిస్తాం. అమ్మ అయిన భూమి చుట్టూ తిరుగుతున్నాడు. కాబట్టి అమ్మ సోదరుడు అయిన చంద్రుడు మనకు మామ అవుతాడు. ఇది భౌగోళిక కారణం. ఈ రెండు కారణాల వల్ల చంద్రుడిని చందమామ అని పిలుస్తూ ఉంటాం...ఇకపోతే మన పురాణాలు, జ్యోతిష్య శాస్త్రాల్లో ఖగోళ విషయాలు అనేకం ఉన్నాయి. వాటిని వెలికితీసి అధ్యయనం చేయాల్సి ఉంది. ఖగోళ పరిశోధనలకు ఇది ఎంతగానో దోహదం చేయగలదు. ఇక మనశాస్త్రవేత్తల కృషి ద్వారా భారత్ సగర్వంగా తలెత్తుకునేలా చేసింది. సురక్షితంగా విక్రమం చంద్రుడిని చేరుకుంది. చంద్రుడిపై ల్యాండింగ్ ఒక కీలక ఘట్టం మాత్రమే. విక్రమ్, ప్రజ్ఞాన్ రోవర్ చేయాల్సింది చాలా ఉంది. ల్యాండర్ విక్రమ్ నుంచి బుధవారం వేరుపడిన ప్రజ్ఞాన్ రోవర్ పని మొదలుపెట్టింది. ఈ మేరకు గురువారం ఉదయం ఇస్రో ట్విటర్ వేదికగా సమాచారం ఇచ్చింది. చంద్రయాన్-3 ల్యాండర్ నుంచి రోవర్ కిందికి దిగింది. చందమామపై భారత్ నడక సాగించిందని ట్విటర్‌లో వెల్లడించింది. ల్యాండర్, రోవర్ పనితీరు అద్భుతంగా ఉన్నాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. విక్రమ్ ల్యాండర్ నుంచి ప్రజ్ఞాన్ ల్యాండర్ కిందికి దిగింది. అతిత్వరలోనే రెండు ఫొటోలు పంపించే అవకాశం ఉందని వివరించారు. భూమ్మీద ఒక పగలు 12 గంటలు. కానీ, చంద్రుడి మీద 14 రోజులు. అంటే 14 రోజులు పూర్తిగా వెలుగు. తర్వాత చీకటి. సోలార్ ప్యానెళ్ల ద్వారా శక్తిని పొందే విక్రమ్, ప్రజ్ఞాన్ చంద్రుడిపై పడే సూర్యరశ్మితో పనిచేస్తాయి. అది ఆగిపోయాక చంద్రుడిపై చీకటి నెలకొని ఉష్ణోగ్రత మైనస్ 180 డిగ్రీలకు పడిపోతుంది. ఈ వ్యవధిలో మనుగడ కష్టమే. అయితే, 14 రోజుల తర్వాత చంద్రుడిపై సూర్యోదయం అయ్యాక.. విక్రమ్, ప్రజ్ఞాన్ సూర్యరశ్మి పడి తిరిగి పనిచేయడం మొదలుపెడితే గొప్ప ప్రయోజనమని ఇస్రో చెబుతోంది. ముఖ్యంగా ల్యాండర్ విక్రమ్ యాక్టివేట్ అయితేనే భూమికి సంకేతాలు చేరతాయి. మొత్తంగా అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ చరిత్ర సృష్టించింది. రోదసిలో ఇప్పటివరకు ఏ దేశమూ అందుకోలేకపోయిన లక్ష్యాన్ని ఇస్రో విజయవంతంగా చేరుకుంది. జాబిల్లిపై విక్రమ్ ల్యాండ్ అయిన కొన్ని గంటల తర్వాత దాని లోపలి నుంచి ప్రజ్ఞాన్ రోవర్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం వెల్లడించింది. చంద్రునిపైకి ఇప్పటికే అమెరికా, యూఎస్ఎస్ఆర్, చైనా రోవర్లను పంపాయి. కానీ, వీటిలో ఏ దేశమూ దక్షిణ ధ్రువ ప్రాంతంలో దిగలేదు. మొట్టమొదటిసారి భారతదేశమే ఆ ఘనత సొంతం చేసుకొన్నది. మొత్తంగా చంద్రుడిపై అంతరిక్ష పరిశోధన మాడ్యూల్‌ను సురక్షితంగా దింపిన నాలుగో దేశంగా అవతరించింది.

# కాలం చెల్లిన కమ్యూనిస్టులు!

### తోకపార్టీగా కాలం వెళ్లదీసే యత్నాలు

### ప్రజల్లో పట్టుపోతున్నా వదలని బింకం

హైదరాబాద్,అగస్ట్24(ఆర్ఎన్ఎ): కమ్యూనిస్టులకు కాలం చెల్లినా..తామూ ఉన్నామని, తమకు ఓటు బ్యాంక్ ఉందని చెప్పుకోవడానికి అప్పుడప్పుడూ పడుతూ లేస్తూ వస్తుంటారు. తెలంగాణలో కెసిఆర్ పెట్టిన వాతతో ఇప్పుడు గిలగిలా కొట్టుకుంటున్నారు. కెసిఆర్ మాత్రమే బిజెపిని నిలవరించే నాయకుడని జెండా ఎగరేసిన నేతలకు కెసిఆర్ కిమ్మనకుండా చేశారు. దీంతో లోలోప అవమాన బాధ వేదిస్తున్నా...తమ సత్తా చాటుతామంటూ లెఫ్ట్ నేతలు ప్రకటనలు చేస్తున్నారు. దేశంలో కాంగ్రెస్‌కు అంతో ఇంతో ప్రజాదరణ ఉన్నా..కమ్యూనిస్టులకు ఆ మాత్రం ఆదరణ కూడా లేదు. పిడివాదం, పడికట్టు పదాలతో వారు చేస్తున్న పోరాటాలు ప్రజలను మెప్పించలేక పోతున్నాయి. అలాగే మునుపటిలా పోరాటాలు కూడా చేయడం లేదు. సమస్యలపై ఉద్యమించడం లేదు. ఉన్న ఒకరిద్దరు నేతలు తమ ఉనికిని చాటుకునే యత్నాల్లో ఉన్నారు. ఎప్పటికి ఏది అవసరమో అది చేద్దాం అన్న ధోరణిలో వారు ఉన్నారు. గతేడాది రాష్ట్రపతి ఎన్నికల్లో మమతా బెనర్జీ ప్రతిపాదించిన యశ్వంత్ సిన్హాకు మద్దతు ఇచ్చారే తప్ప గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్మకు మద్దతు ఇవ్వలేదు. కేవలం బిజెపిని వ్యతిరేకించాలన్న కక్షతో ద్రౌపది ముర్మను వ్యతిరేకించారు. తమ బద్ద శత్రువైన మమతా బెనర్జీతో చేతులు కలిపారు. ఆమె చెప్పినట్లు తలూపారు. ఇదీ నేటి కమ్యూనిస్టు ల సిద్ధాంతం. ఇకపోతే తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే గట్టిగా సమస్యలపై పోరాటాల ద్వారా ప్రజలను కదిలించలేక పోతున్నారు. మునుగోడు ఉప ఎన్నికలో కూడా టిఆర్ఎస్ పిలువడమే..ఆలస్యం పోయి కెసిఆర్ చంకనెక్కారు. మతోన్మాద శక్తులను ఓడించాలని నిర్ణయించి మద్దతు ఇచ్చామని సిపిఐ, సిపిఎంలు ప్రకటించుకున్నాయి. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. పోటీ చేయడమో లేకపోతే గమ్మున ఉండడమో చేయకుండా గడీల పాలన అంటూ విమర్శించిన కెసిఆర్‌కు మద్దతు ప్రకటించడం వెనక మతలబు లేదని అనుకోలేం. ఏం ఆశించి ఈ నిర్ణయం తీసుకున్నారో ప్రజలు కూడా ముక్కున వేలేసుకున్నారు. దేశంలో మోదీ ప్రభుత్వం నిరుపేదలపై పెనుభారం మోపుతుందని, నిత్యావసర సరుకులు మొదలుకొని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల వరకు విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని వాదిస్తున్న వారు ఎందుకు కెసిఆర్ వెంట నడిచారో చెప్పడానికి సరైన కారాణాలు లేవు. పోనీ మోడీకి వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేస్తున్నారా అంటే అదీ లేదు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించి మోదీ ప్రభుత్వానికి తగి న బుద్ధి చెప్పాలని అంటున్న వారు..ఇది సాధ్యమా అన్నది ఆలోచించడం లేదు. ఎందుకంటే దేశంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం లేకుండా పోయింది. ఒకరిద్దరు నేతలు తప్ప క్యాడర్ కూడా లేదు. అలాగే కెసిఆర్‌ది గడీల పాలన అంటూ విమర్శలు చేసిన వారు ఆయనతో ఎందుకు జత కట్టారో చెప్పడం లేదు. స్వాతంత్ర్య పోరాట చరిత్ర, తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తుందని ఆరోపించినంత మాత్రాన ప్రజలు నిజాలు తెలుసుకోలేకుండా ఉండరు. నిజానికి దేశ చరిత్రను వక్రీకరించిన వారిలో కమ్యూనిస్టులు ముందుంటారు. ఇలా సిద్దాంతం లేకుండా వారి రాజకీయ గమ్యం సాగుతోంది. అందుకే వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోతోంది. కలసి పోరాడాలన్న ఆకాంక్ష ఉన్నా ముందరి కాళ్లకు బంధం పడుతోంది. ఇతర పార్టీలతో పొత్తులకు వెంపర్లాడుతున్న లెఫ్ట్ నేతలు సంస్థాగతంగా బలహీనం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా సిద్ధాంతాలను మార్చుకోకపోవడం కూడా ఒక కారణంగా చూడాలి. వీరు ఎంతసేపూ మరో పార్టీకి తోకపార్టీగా మారడం మినహా గట్టిగా చేస్తున్న ప్రయత్నాలు శూన్యం. అందుకేనేమో గతంలో కమ్మూనిస్టులకు ఉన్న ప్రజాదరణ కాలక్రమేణా కనుమరుగు అవుతోంది. అయినా ఆ పార్టీల్లో ఆత్మవిమర్శ అన్నది మచ్చుకైనా కానరావడం లేదు. పోరాటాల్లో ఆరితేరిన లెఫ్ట్ పార్టీలు ఎందుకనో ప్రజల్లో స్థానం సంపాదించుకోలేక పోతున్నారు. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు లెఫ్ట్ పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి కనీసం కూటమిగా అయినా ముందుకు సాగాలి. విలీనం కావాలన్న ఆశ ఎలాగూ నెరవేరనప్పుడు కూటమిగా ముందుకు సాగాలన్న గట్టి నిర్ణయం కూడా తీసుకోవ డం లేదు. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది. హిందువులు ఏదైనా చేస్తే దానిని తీవ్రంగా పరిగణించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. కాశ్మీర్‌లో మత ఆందోళనలను. పాక్ ఉగ్రవాదుల దుశ్చర్యలను,. ఐఎస్ ఉగ్రవాదుల ఊచకోతలను తీవ్రంగా వ్యతిరేకించి ప్రజలకు అండగా నిలిచిన దాఖలాలు లేవు. ఇక లెఫ్ట్ ఐక్యత లేదా విలీనం విషయంలో సిపిఐ ఎప్పుడూ ఉదారంగా మాట్లాడు తుంటుంది. అందుకు సిపిఎం సిద్ధంగా లేదు. ఈ క్రమంలో మోడీ అనుకుంటున్నట్లు కాంగ్రెస్ ముక్త భారత్‌తో పాటే కమ్యూనిస్ట్ ముక్త భారత్ కూడా సాకారం కాబోతున్నదా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. ప్రతిసారీ జరిగే లెఫ్ట్ సమావేశాల్లో ఐక్యత, ఐక్యపోరాటల గురించి చెబుతున్నా కార్యాచరణ అన్నది లేకపోవడం కారణంగా కమ్యూనిస్టులు ముందుకు సాగడం లేదు. అందుకే ఒక్కో రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోతున్నారు. సత్వర రాజకీయ అవసరాలపైనా చర్చించి ప్రజల్లో నమ్మకం కలిగేలా చేస్తే తప్ప లెఫ్ట్‌కు అవకాశాలు లేవనే చెప్పాలి.

## తిరుచానూరులో వ్రతానికి భారీగా ఏర్పాట్లు

తిరుపతి,ఆగస్ట్24(ఆర్ఎన్ఎ): తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం25న వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆస్థాన మండపంలో వరలక్ష్మీవ్రతం నిర్వహించనున్నట్లు అధికారులు చెప్పారు. అదే రోజు సాయంత్రం ఆరు గంటలకు స్వర్ణరథంపై అమ్మవారు తిరుమాడవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.రూ.500 టిక్కెట్‌తో ఇద్దరు భక్తులు వరలక్ష్మీవ్రతంలో పాల్గొనవచ్చని, దీనికి 500 టిక్కెట్లను భక్తులకు ఇస్తున్నామని అన్నారు. ఎల్ఈడీ స్క్రీన్ల వద్ద భక్తులు వరలక్ష్మీవ్రతాన్ని వీక్షించవచ్చన్నారు. డీపీపీ ద్వారా గాజులు, పసుపు, కంకణాలను అందజేస్తా మన్నారు. వరలక్ష్మీవ్రతం రోజున ఆలయంలో ఆర్జిత సేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దుచేసి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామన్నారు. అన్నప్రసాద వితరణకూ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎక్కడా తొక్కిసలాటకు చోటు లేకుండా బారికేడ్లు, ప్రత్యేక క్యూలను ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

## తిరుమల తొలి పౌరుడు శ్రీ తిరుమలనంబి

- ఆచార్య చక్రవర్తి రంగనాథన్

- వేడుకగా శ్రీ తిరుమలనంబి 1050వ అవతార మహోత్సవాలు



తిరుమల, 2023 ఆగస్టు 24: తిరుమల శ్రీవారికి పుష్ప కైంకర్యం, మంత్రపుష్ప కైంకర్యం, వేదపారాయణ కైంకర్యం, ఇతర కైంకర్యాలు చేసి తిరుమల తొలి పౌరుడిగా శ్రీ తిరుమలనంబి నిలిచారని తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య చక్రవర్తి రంగనాథన్ పేర్కొన్నారు. ప్రముఖ వైష్ణవాచార్యులు శ్రీ తిరుమలనంబి 1050వ అవతార మహోత్సవం





గురువారం తిరుమలలోని శ్రీవారి ఆలయ దక్షిణ మాడ వీధిలో గల శ్రీ తిరుమలనంబి ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య చక్రవర్తి రంగనాథన్ కీలకోపన్యాసం చేశారు. శ్రీవారి కైంకర్యాలు చేసేందుకు శ్రీ తిరుమలనంబి 973వ సంవత్సరంలో తిరుమలకు చేరుకున్నారని తెలిపారు. శ్రీ తిరుమలనంబి స్వయాన శ్రీభగవద్ రామానుజులవారికి మేనమామ అన్నారు. శ్రీమద్ రామానుజాచార్యులకు రామాయణంలోని రహస్యార్థాలను చెప్పి, విశిష్టాద్వైత మతానికి పునాది వేశారని తెలియజేశారు. ఇంతటి పాండిత్యం గల తిరుమలనంబి తన జీవితం మొత్తాన్ని స్వామివారి కైంకర్యానికి అంకితం చేసి శ్రీవారి చేత తాత అని పిలిపించుకున్నారని, ఈ కారణంగానే వారికి తాతాచార్య వంశీయులుగా పేరు వచ్చిందని వివరించారు. ''తిరుమలనంబి దివ్యచరితామృతం" పుస్తకావిష్కరణ

ఈ సందర్భంగా తిరుమలనంబికి సంబంధించిన విశేష అంశాలతో రచించిన తిరుమలనంబి దివ్యచరితామృతం పుస్తకాన్ని ఆవిష్కరించారు. విజయవాడకు చెందిన శ్రీ పాలకొలను వెంకటరామిరెడ్డి ఈ పుస్తకాన్ని తెలుగులో రచించారు. దీన్ని గిద్దలూరుకు చెందిన శ్రీ గంటా మోహన్ రెడ్డి ఇంగ్లీషులోకి, బెంగళూరుకు చెందిన శ్రీ రంజని కన్నడ భాషలోకి అనువదించారు. అనంతరం శ్రీ తిరుమలనంబి జీవితవిశేషాలపై 16 మంది పండితులు కూలంకషంగా ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో శ్రీ తిరుమలనంబి వంశీకులు శ్రీ కృష్ణమూర్తి తాతాచార్యులు, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్రీ పురుషోత్తం, తాతాచార్య వంశీయులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు

### మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్

హైదరాబాద్,ఆగస్ట్24(ఆర్ఎన్ఎ): ప్రశాంత వాతావరణంలో గణెళిశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఖైరతాబాద్ గణెళిశుడికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. లక్షలాది మంది వివిధ ప్రాంతాల నుంచి దర్శనం కోసం వస్తుంటారన్నారు. భక్తులు, నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందు లేకుండా ప్రతియేటా అన్ని ఏర్పాట్లు చేస్తునట్లు వెల్లడించారు. మినీ ఇండియాగా పిలుచుకునే హైదరాబాద్ నగరంలో గణెళిశ్ ఉత్సవాలు ఎంతో సంబరంగా సాగుతాయని అన్నారు.

## మహారాష్ట్రలో మరోమారు జికా కలకలం

### జికా సోకిన వ్యక్తిని గుర్తించిన వైద్యులు

ముంబై,అగస్టు24(ఆర్ఎన్ఎ): దేశంలో జికా వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తున్నది. మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తికి జికా వైరస్ పాజిటివ్‌గా తేలింది. దాంతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముంబయి చెంబూర్ సమీపంలోని ఎం-వెస్ట్ వార్డులో నివాసం ఉంటున్న 79 సంవత్సరాల వ్యక్తికి జికా వైరస్ సోకినట్లు తేలింది. ప్రస్తుతం అతడు పూర్తిగా కోలుకున్నాడని, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పేర్కొన్నారు. సదరు వ్యక్తి జులై 19 నుంచి జ్వరం, ముక్కు మూసుకుపోవడం, దగ్గుతో సహా పలు లక్షణాలు కనిపించాయి. మొదట ఓ ప్రైవేటు వైద్యుడి వద్ద చికిత్స తీసుకున్నాడు.ప్రస్తుతం జికా వైరస్‌కు నిర్దిష్టంగా ఏ చికిత్స లేదు. నొప్పి నుంచి ఉపశమనం కోసం విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. జికా వైరస్‌ను తొలిసారిగా 1947లో ఉగాండాలోని జికా ఫారెస్ట్‌లో తొలిసారిగా గుర్తించారు. 2015లో అమెరికాలో, బ్రెజిల్‌తో పాటు పలు దేశాలకు సైతం వైరస్ సోకింది. ఆఫ్రికా, నైరుతి ఆసియా, పెసిఫిక్? ద్వీపాల్లో జికా వైరస్? కలకలం సృష్టించింది. 2016లో బ్రెజిల్?లో ఈ వైరస్ కారణంగా సంక్షోభం ఏర్పడగా.. ఆ దేశాన్ని సంక్షోభాన్ని కుదిపేసింది. భారత్‌లో కేరళ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ సహా పలు రాష్టాల్లోనూ కేసులు నమోదయ్యాయి. జికా వైరస్ సాధారణంగా దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఏడిస్ దోమల కారణంగా సోకుతుంది. మనిషిని కుడితే.. జికా సోకే ప్రమాదం ఉంటుంది.

## బిజెపివి మాటలే తప్ప చేతల్లో శూన్యం

### అభివృద్ధికి కేరాఫ్ తెలంగాణ మాత్రమే

### మంత్రి వేముల ప్రశాంతరెడ్డి వెల్లడి

నిజామాబాద్,ఆగస్ట్24(ఆర్ఎన్ఎ): కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాటలే తప్ప పనులు చేయదని రాష్ట్ర మంత్రి వేలు ప్రశాంతరెడ్డి విమర్శించారు. ఎటూ తోచక ఆ పార్టీ నేతలు బిఆర్ఎస్‌ను విమర్శించడం పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ధర్నాల పేరుతో వారు చేస్తున్న డ్రామాలను ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణలో కులవృత్తులను ప్రోత్సహించడంతో పాటు ఆదుకుంటున్న ఘనత సిఎం కెసిఆర్‌దన్నారు. అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలించిందన్నారు. ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు సిఎం కెసిఆర్ అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వృత్తిని నమ్ముకొని ఉన్న వారికి కోసం ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ప్రజలకు ప్రమాదకరంగా మారిన బీజేపీని ఓడించడమే తమ ప్రధాన కర్తవ్యమని అన్నారు. గతంలో అమితషా



చెప్పులు మోసి బండి సంజయ్ తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. మోడీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగు దల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది. కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలను అమలుచేస్తోంది. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికితీస్తా నన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. మహిళలు, దళితులు, మైనారిటీలపై వందల సంఖ్యలో దాడులు పెరిగిపోయాయని అన్నారు. నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలం బిస్తోంది.

# కొలిచిన వారికి కొంగు బంగారమై వరాలనిచ్చే మహాలక్ష్మే ఈ వరలక్ష్మి

## -సాక్షాత్తు లక్ష్మి స్వరూపులైన అక్కాచెల్లెళ్లకు నేటి వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు



శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం. వరలక్ష్మి దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని కొలుస్తారు. ఈ పూజలు తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం మరియు శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఈ రోజున భారత దేశంలో ఐచ్ఛిక సెలవు దినాన్ని ప్రకటిస్తారు. ప్రార్థన నమస్తేస్తు మహామాయే శ్రీ పీఠే సుర పూజితేశంఖచక్ర గదా హస్తే మహాలక్ష్మి నమోస్తుతేతాత్పర్యంమహామాయారూపిణి, శ్రీపీఠవాసిని, దేవతలు నిరంతరం సేవించే లోకమాత, శంఖ, చక్ర, గదల్ని ధరించిన మహాలక్ష్మి దేవి అష్టైశ్వర ప్రదాయిని. అష్ట సంపదల్ని అందించే జగన్మంగళ దాయిని. అష్టైశ్వరాల్నీ కలగజేసే అష్టలక్ష్మి రూపాన్నే వరలక్ష్మి దేవిగా మనం ఆరాధిస్తాం. భక్తితో పూజించినవారికీ, కొలిచినవారికీ కొంగుబంగారమై వరాలనిచ్చే మహాలక్ష్మే వరలక్ష్మి. పురాణ గాథ స్కాంద పురాణం లో పరమేశ్వరుడు వరలక్ష్మి వ్రతం గురించి పార్వతీదేవికి వివరించిన వైనం ఉంది. లోకంలో స్త్రీలు సకల ఐశ్వర్యాలనూ, పుత్రపౌత్రాదులనూ పొందేందుకు వీలుగా ఏదైనా ఓ వ్రతాన్ని సూచించమని పార్వతీదేవి ఆది దేవుణ్ని కోరుతుంది. అప్పుడు శంకరుడు, గిరిజకు వరలక్ష్మి వ్రత మహాత్మ్యాన్ని వివరించాడని చెబుతారు. అదే సందర్భంలో శివుడు ఆమెకు చారుమతీదేవి వృత్తాంతాన్ని తెలియజేశాడంటారు. భర్త పట్ల ఆదరాన్నీ, అత్తమామల పట్ల గౌరవాన్నీ ప్రకటిస్తూ చారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతల్ని నిర్వహిస్తూ ఉండేది. మహాలక్ష్మీదేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన చారుమతి, అమ్మవార్ని త్రికరణ శుద్ధిగా పూజిస్తుండేది. ఆ మహా పతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగి, స్వప్నంలో ఆమెకు సాక్షాత్కరిస్తుంది. శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారాన తనను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని ఆమెకు దేవదేవి అభయమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సిరి సంపదల్ని అందుకుందని ఈశ్వరుడు, గౌరికి విశదపరచాడని పురాణ కథనం. దాంతో పార్వతీ దేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించి, వరలక్ష్మి కృపకు పాత్రురాలైందని చెబుతారు.ఎందుకు ఈ వ్రతం అష్టలక్ష్ముల్లో వరలక్ష్మీదేవికి ఓ ప్రత్యేకత ఉందంటారు. మిగిలిన లక్ష్మి పూజలకంటే వరలక్ష్మి పూజ శ్రేష్ఠమని శాస్త్ర వచనం. శ్రీహరికి ఇష్టమైన, పైగా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు. సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకలాభీష్టాలకోసం, నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ వరలక్ష్మి వ్రతాన్ని వివిధ సంప్రదాయాల్లో ఆచరిస్తారు. ఎవరు ఏ పద్ధతులు పాటించినా శ్రీ లక్ష్మిని కొలిచే తీరు మాత్రం అందరిదీ ఒక్కటే! సకల శుభంకరమైన, సన్మంగళదాయకమైన వరలక్ష్మీదేవి పూజ జగదానందకరమైనదని భక్తులందరి ప్రగాఢ విశ్వాసం. వరలక్ష్మి వ్రతం పూజ సామగ్రి పసుపు, కుంకుమ, తమల పాకులు, వక్కలు,అరటి పండ్లు, ఊదు బత్తీలు/దూపం కలికెలు, హారతి కర్పూరము, పసుపు అక్షతలు, పూలు, కొబ్బరి కాయ/కలశం మీదికి, కొబ్బరికాయ అర్చనకు, దీపారాధన కుంది – పెద్దది, దీపారాధన కుంది – చిన్నది, గంధం, గంట, హారతి పళ్లెము, వత్తులు, దీపారాదన నూనె ఆవునెయ్యి, అమ్మవారికి కలశము, అర్చన కలశము, పంచామృతాలు, అమ్మవారికి పీఠము/పీట, ఒక పళ్లెము – దీపారాధన హారతి పళ్లెము ఉంచుటకు, బియ్యము తో ఉన్న చిన్న పళ్లెము పసుపు గణపతికి, ఒక రవికె గుడ్డ, అమ్మవారి అలంకరణ సామగ్రి, వడపప్పు, పానకము, పతిని పావలా కసుగా చేసి కుంకుమ తో అధినవి రెండు వస్త్రాలు, పత్రితో రుద్రాక్షమాల గా చేసి పసుపు/కుంకుమ లతో అలదిన యజ్ఞ ఉపవీతము, అర్చన కలశము ప్రక్కన గిన్నె, ఆచమనమునకు గ్లాసు ప్రక్కన పల్లేము, కొద్దిగ ఏలకులు/లవంగాల పొడి, చెంచాలు, కూర్చొను వారికి తగినన్ని పీటలు, నూతన వస్త్రాలు అమ్మవారికి ధరింప దలచితే ప్రత్తి వస్త్రాలు అక్కరలేదు, మామిడి ఆకులు మందిర అలంకరణకు, చిల్లర రూపాయిలు, పన్నీరు లేక గంధము కలిపిన నీరు, నవ సూత్రములు ఎంత మంది పూజకు ఉంటే అంతమందికి తెల్లని దారములు తీసుకొని తొమ్మిది ముడులు వేసి కుంకుమలో అలధినవి. పాటకు జ్యోతులు తొమ్మిది బియ్యపు పిండి బెల్లముతో కలిపి చేసినవి, నానబోసిన శనగలు,వ్రత విధి విధానం తొలుత పసుపు తో గణపతి ని చేసి పూజించి, కలశం లోనికి వరలక్ష్మి దేవిని ఆవాహన చేసి షోడశోపచార పూజ తరువాత అథాంగ పూజచేయవలెను. దాని తరువాత అష్టోత్తరశతనామ పూజతో నామాలను చదివి, దూప, దీప, నైవేద్యాలను తాబూలాలని సమర్పించి కర్పూర నీరాజనం, మంత్రపుష్పం సమర్పించి మంగళహారతి ఇచ్చి తోరగ్రంథి పూజ చేసి తోరబంధన మంత్రం పఠిస్తూ ఆ నవసూత్రాన్ని కుడిచేతికి కట్టుకొనవలెను. నవకాయ పిండివంటలూ, పండ్లూ మొదలైన వాటిని అమ్మవారికి సమర్పించి. చివరగా వాయనదాన మంత్రం పఠిస్తూ ఒక ముత్తైదువకు తాంబూలం సమర్పిస్తూ ఆమెని మహాలక్ష్మి గా భావించి వాయనమీయవలెను.తోరగ్రంథి పూజ తొమ్మిది దారపుపోగులతో తొమ్మిది ముడులు వేసి మధ్య మధ్య పంచపుష్పాలను కట్టి దానికి తోరగ్రంథి పూజ చేయవలెను.ఓం కమలాయై నమ ప్రథమ గ్రంథిం పూజయామి.ఓం రమాయై నమ ద్వితీయ గ్రంథిం పూజయామి.ఓం లోకమాత్రే నమ తృతీయ గ్రంథిం పూజయామి.వరలక్ష్మి వ్రత కథ ఒకనాడు పరమేశ్వరుడు కైలాస గిరియందు సకల మునిగణ సంసేవితుడైయున్న సమయంబున పార్వతీ దేవి వినయంబుగా, “ప్రాణేశ్వరా! స్త్రీలు సకలైశ్వర్యములు కలిగియుండుటకు ఆచరించదగిన వ్రతమేదియో సెలవీయు”దని కోరెను. అంతట పరమేశ్వరుడు, “దేవీ! వరలక్ష్మి వ్రతమనునది స్త్రీలకు సౌభాగ్యమొసగును. దానిని శ్రావణమాసమందు పౌర్ణమికు ముందు వచ్చు శుక్లపక్ష శుక్రవారము నాడు చేయవలెను” అనెను. అది విని యామె, “స్వామీ! ఆవ్రతం ఎలా ఆచరించవలెనో సెలవీ”య వేడెను. మరియు, “ఆ వ్రతాన్ని మునుపు ఎవరాచరించి తరించారో తెలుపగోరెద” ననెను. అంతట పరమేశ్వరుడు “ఓ పడతీ! ఆ వ్రతకథను చెప్పెదను వినుము” అని కథ చెప్పెను.పూర్వము మగధ రాజ్యమున కుండిన నగరమను నొక పురము గలదు. అది బహుసుందరమయిన పట్టణము. అందు చారుమతి యను ఒక సాధ్వి కలదు. ఆమె సద్గుణములకు మెచ్చి ఆదిలక్ష్మి ఆమె స్వప్నమున ప్రత్యక్షమై ఆమెతో, “చారుమతీ! నీసద్గుణములకు నేను మెచ్చితిని నీకు కావలయు వరములనొసగు తలంపు నాకు కలిగెను. కావున నీవు శ్రావణ పౌర్ణమి ముందు వచ్చు శుక్రవారమునాడు వరలక్ష్మి వ్రతము చేయుము. అప్పుడు నీవు కోరిన కోరికలను దీర్చెద” నని చెప్పి మాయమయ్యను. వెంటనే ఆమె మేల్గాంచి, తన స్వప్న వృత్తాంతము తన భర్తకు నివేదింప నతడునూ మిగుల సంతోషించి ఆమెనా వ్రతమును చేయుటకు ప్రోత్సహించెను. ఆస్వప్న వృత్తాంతము తెలిసిన ఆ పట్టణ స్త్రీలు శ్రావణమాసం కొరకు ఎదురుచూచుచుండిరి. అంతలో శ్రావణమాసము వచ్చెను. అంతట చారుమతి వారందరితో కలసి నిర్ణీత దినమున స్నానాదులు ఆచరించి, ఒక చోట ఆవు పేడతో అలికి, బియ్యముతో మంటపమేర్పరచి మర్రిచిగుళ్ళు మొదలగు పంచ పల్లవులతో కలశంబేర్పరచి, అందు వరలక్ష్మిని ఆవాహనం చేసి, సాయంత్రమైనంత నధిక భక్తితోలక్ష్మీం క్షీరసముద్రరాజతనయాంశ్రీ రంగధామేశ్వరీం।దాసీభూత సమస్తదేవ వనితాంలోకైక దీపాంకురాం।శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవఃబ్రహ్మేంద్ర గంగాధరాం।త్వాం త్రిలోక్య కుటుంబినీం సరసిజాంవందేముకుందప్రియాం॥అని స్తుతించి, తొమ్మిది రంగులు గల తోరణము కుడిచేతికి గట్టుకొని, యధాశక్తిని లక్ష్మీదేవికి ఫలభక్ష్య పానీయ పాయసాదులు నైవేద్యముగా సమర్పించి, ప్రదక్షణ మొనర్చెను. అట్లు వారు ప్రదక్షణము చేయుచుండగా ఘల్లు ఘల్లు మని ధ్వని వినిపించుటచే వారు క్రిందకి చూడగా వాళ్ళ కాళ్ళకు గజ్జెలు, అందెలు మున్నగు ఆభరణములు కనిపించెను. కానీ భక్తి తప్పక వారు రెండొవసారి ప్రదక్షణము చేయగా వారి హస్తములు నవరత్నఖచిత కంకణ సుందరము లయ్యెను. మూడవ ప్రదక్షణము చేసిన వెంటనే వారి యిండ్లు సకల సంపత్సమృద్ధము లయ్యెను. పిమ్మట చారుమతీ వ్రతము చేయించిన బ్రాహ్మణులకు యధావిధిగా యధాశక్తిని దక్షిణ తాంబూలాదుల నొసంగి సంతుష్టిని చేసి పంపి, వ్రత ప్రసాదములను బంధుమిత్రాదులకు పెట్టి, తానునూ భుజించి, సుఖముగా నుండెను. ఆమె లోకోపకారముగా నిట్టి వ్రతమును జేయించినందులకు ఊరిలోనివారందరూ ఆమెను వేనోళ్ళ బొగడిరి. నాటి నుండి స్త్రీలందరూ ఆ వ్రతమును ప్రతి సంవత్సరమూ చేయుచుండిరి. ఆ వ్రతమును అన్ని వర్ణముల వారునూ జేయవచ్చును.

# యాక్టివ్ మోడ్ లోకి కాంగ్రెస్, బీజేపీ

హైదరాబాద్, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)బీఆర్ఎస్ అసంతృప్త నేతలకు గాలం వేస్తున్న కాంగ్రెస్.. డిసెంబర్ తర్వాత హస్తానిదే అధికారమని వారికి ఆశ చూపుతున్నది. అయితే చాలా మంది నేతలు పార్టీ లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నా.. టికెట్లపై గ్యారంటీ ఇవ్వకపోవడంతో డైలమాలో ఉన్నట్లు తెలిసింది. టికెట్లపై స్పష్టమైన హామీ లభిస్తే, చాలా మంది నేతలు కండువా కప్పుకునేందుకు క్యూ కడతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.బీఆర్ఎస్ ఫస్ట్ లిస్ట్ రిలీజ్ చేసిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. పలువురు సిట్టింగులతో పాటు ఆశావహులకు అధికార పార్టీ మొండిచేయి చూపడంతో పలువురు నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇలాంటి వారిని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు టార్గెట్ చేశాయి. ప్రజల్లో ప్రభావం చూపగలిగే లీడర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. టీ కాంగ్రెస్ చేరికల కమిటీ చైర్మన్ గా ఉన్న మాజీ మంత్రి జానారెడ్డి వయసు రిత్యా అంతగా యాక్టివ్ గా ఉండడం లేదు. కానీ కేసీఆర్ ను ఓడించాలని కసితో ఉన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి, మాజీ ఎంపీలు పొన్నం, మధుయాష్కీగౌడ్, ఎంపీ కోమటిరెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ తదితర నేతలు ఇతర పార్టీ నుంచి చేరికలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే చర్చలు మొదలు పెట్టారు. ప్రధానంగా బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తున్నారు. బీజేపీ నుంచి వస్తున్నవాళ్లతోనూ చర్చలు జరుపుతున్నారు. కాంగ్రెస్ ను పవర్ లోకి తీసుకురావాలంటే బలమైన నేతలకు కండువా కప్పాల్సిందేనని, దీనిలో భాగంగానే అన్ని జిల్లాల్లో చేరికలపై ఫోకస్ పెట్టినట్లు టీపీసీసీ కి చెందిన ఓ నేత తెలిపారు.కర్ణాటక రిజల్ట్స్ తర్వాత కాంగ్రెస్ గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగింది. రాష్ట్రంలో ఓటు బ్యాంకు కూడా పెరుగుతున్నట్లు బీఆర్ఎస్ అధ్యయనం లో తేలినట్లు తెలిసింది. మరోవైపు ప్రభుత్వ వ్యతిరేక ఓటు కూడా కాంగ్రెస్ వైపు మళ్లే చాన్స్ ఉన్నట్లు తెలుస్తున్నది. దీంతో ఈ సారి తామే అధికారంలోకి వస్తామనే ధీమాలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ఈక్రమంలో బీఆర్ఎస్ లో బలమైన నేతలుగా ఉన్నోళ్లకు బీ ఫామ్ ఇవ్వడం వలన పార్టీతోపాటు ఆయా లీడర్ల భవిష్యత్తు కూడా మెరుగ్గా ఉంటుందనేది కాంగ్రెస్ పార్టీ విశ్వాసం. అయితే వచ్చినోళ్లు గెలిచి మళ్లీ ఇతర పార్టీల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్ స్ట్రిక్ట్ రూల్ ను ఇంప్లిమెంట్ చేయాలని భావిస్తున్నది.బీఆర్ఎస్ నుంచి టికెట్లు దక్కని నేతలపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిసింది. మాజీ మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతోపాటు కీలక నేతలైన వేముల వీరేశం, ముద్దగోని రామ్మోహన్ గౌడ్, నీలం మధు ముదిరాజ్, మలిపెద్ది సుధీర్ రెడ్డి, జలగం వెంకట్రావ్, ఎడ్ల సుధాకర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రాములు నాయక్ తోపాటు ఇటీవల మంత్రి హరీశ్ రావు పై తీవ్ర విమర్శలు చేసిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును పార్టీలో తీసుకువచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు సమాచారం.

# కొడంగల్ నుంచే పోటీ చేస్తా - రేవంత్ రెడ్డి

రంగారెడ్డి ఆగస్టు 24, (న్యూస్ పల్స్),దాడులు చేసి ఎన్నికల్లో గెలవలనుకునే వారికి ప్రజలు గుణపాఠం చెబుతారని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం నాడు కొడంగల్ లో అయన మీడియాతో మాట్లాడారు. కొడంగల్ ను దత్తత తీసుకుంటామని ఆనాడు కేసీఆర్ మాట ఇచ్చి మోసం చేశారు. హైదరాబాద్–బీజాపూర్ హైవే తెచ్చింది నేను. కొడంగల్ లో కట్టిన గుడి, బడి అన్నీ నా హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే. కొడంగల్ కు తాగునీరు తెచ్చి దాహార్తిని తీర్చింది నేను కాదా ? కొడంగల్ నియోజకవర్గానికి 30 సబ్ స్టేషన్లు తెచ్చింది మేమని అన్నారు.కొడంగల్ ప్రజలకు బస్ డిపో తెచ్చింది మేము. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి మా హయాంలోనే జరిగింది. బీఆరెస్ హయాంలో నారాయణ్ పేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయకుండా కొడంగల్ కి అన్యాయం చేశారు. నేను చేసిన పనులకు శిలాఫలకాలు వేయడం తప్ప బీఆరెస్ చేసిందేం లేదు. జిల్లాలు పెంచి కొడంగల్ ను ముక్కలు చెక్కలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ దత్తత తీసుకుంటే కొడంగల్ కు ఏం జరిగింది? రెండేళ్లలో కృష్ణా జలాలు తెచ్చి కాళ్లు కడుగుతామని కేసీఆర్ అనలేదా. ఐదేళ్లయినా ఎందుకు తీసుకురాలేదు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కట్టకుండా కొడంగల్ కు నీళు రావు. కనీసం మండల కేంద్రాల్లో జూనియర్ కాలేజీలను కూడా నిర్మించలేదు. మరోసారి కొడంగల్ ప్రజలను మోసం చేయాలని బీఆరెస్ భావిస్తోంది. మీరు దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేవారు ఎవరూ లేరు. మీరు చేతితో కొడితే.. ప్రజలు మిమ్మల్ని చెప్పుతో కొడతారు. దాడులు చేయడం మా విధానం కాదు... అభివృద్ధి చేయడమే మా విధానం. పేదల జీవన ప్రమాణాలు పెంచి రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దడమే మా విధానం. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం అందించడమే మా విధానం. ప్రతీ నెలా మొదటి తారీఖున రూ.4వేలు పెన్షన్ ఇవ్వడం మా విధానం. ఇల్లు కట్టుకునే పేదలకు రూ.5 లక్షలు సాయం చేయడం మా విధానం. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకోవడం మా విధానం. కేసీఆర్ ఒడిపోతుండు కాబట్టే గజ్వేల్ నుంచి పారిపోతుండు. కేసీఆర్ ఓటమి ఖాయమైంది కాబట్టే ఆపద మొక్కులు మొక్కుతుండు. ఓటమి భయం కేసీఆర్ గొంతులో స్పష్టంగా కనిపిస్తోంది. కేసీఆర్ కుటుంబం లక్ష కోట్లు సంపాదించుకుంది... హైదరాబాద్ చుట్టూ 10వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. గుర్నాథ్ రెడ్డి సూచనతో నేను కొడంగల్ నుంచే పోటీకీ ఇవాళ గాంధీభవన్ లో దరఖాస్తు చేస్తాం. మీరంతా ఆశీర్వదించాలని కోరుతున్నానని అన్నారు.



# బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్

## -నేడు ఆయన జయంతి



బిందేశ్వరి ప్రసాద్ మండల్ భారతదేశ పార్లమెంటు సభ్యుడు, మాజీ బీహార్ ముఖ్యమంత్రి ,సంఘ సంస్కర్త. అతను రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ (మండల్ కమిషన్ గా సుపరిచితం) కు చైర్మన్ గా వ్యవహరించాడు. అతను ఉత్తర బీహార్ లోని సహర్సా లో అత్యంత ధనుకులైన యాదవ్ జమీందారీ (భూస్వాములు) కుటుంబం లో నన్మించాడు. కమిషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని “అదర్ బేక్ వర్డ్ క్లాసెస్”(ఓబీసీ) (ఇతర వెనుకబడిన కులాలు) గా నివేదిక ప్రకారం నివేదించింది. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉన్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది. బి.పి. మండల్ ( బిందేశ్వరి ప్రసాద్ మండల్ ) బీహార్ లోని బనారస్ లోని ఒక యాదవ్ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించాడు.. మాధేపురా జిల్లాలోని మెరో గ్రామంలో పెరిగాడు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యని , దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేసాడు. 1930 లలో పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేసిండు. ఆ తరువాత పై చదువులకై అతను ప్రెసిడెన్సీ కళాశాల కలకత్తాలో చేరిండు. దురదృష్టవశాత్తు, ఇంట్లో కొన్ని అనివార్యమైన పరిస్థితుల కారణంగా, అతను తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది.మండల్ తన 23 వయేటా జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యాడు. 1945–51 మధ్య కాలములో మాధేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండానే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ గా పని చేసాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదలైంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. అధికార పక్షములో ఉండి బీహార్ లోని బలహీనవర్గ కుర్మీలపై అగ్రవర్ణ రాజుపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. 1965 లో తన నియోజకవర్గంలో భాగంగా ఉన్న గ్రామమైన పామాలో మైనారిటీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలపై మాట్లాడాలని కోరుకున్నప్పుడు అధికార పక్షములో ఉండి ఈ అంశంపై మాట్లాడకూడదని ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన మనస్సాక్షిని చంపుకోలేక తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్ధమై సంయుక్త సోషలిస్ట్ పార్టీ (ఎస్.ఎస్.పి) లో చేరాడు. ఎస్.ఎస్.పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్ గా నియమించబడ్డాడు.1967 లో జరిగిన ఎన్నికలలో ఎస్.ఎస్.పి అభ్యర్థుల ఎంపికపై ఆయన చేసిన కృషి, ఆయన ప్రచారం వల్ల 1962 లో కేవలం 7 సీట్లు కల ఆ పార్టీకి 1967 లో 69 సీట్లు వచ్చాయి. బీహార్లో మొట్టమొదటి కాంగ్రెస్ యేతర ప్రభుత్వం ఏర్పడింది. అతను పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ మంత్రివర్గంలో చేర్చారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసాడు. కానీ పార్టీలో, ప్రభుత్వములో కొన్ని విబేధాలు రావడముతో కాంగ్రెస్ పార్టీ బయటి నుండి మద్దతు ఇవ్వడంతో 1968 ఫిబ్రవరి 1 న అతను బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా పదవీ భాధ్యతలు స్వీకరించాడు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ వేసి విచారణ చేయించాడు. ఆ కమిషన్ నివేదికను బయలుపరచకుండా అప్పటి ప్రధాని ఇందిరాగాంధి స్వయంగా ఒత్తిడి తీసుకవచ్చింది. ప్రధానితో అతను మాట్లాడడానికి నిరాకరించడముతో ప్రభుత్వముపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడంతో 30 రోజులకే మండల్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అతను తరచూ తన మంత్రులకు, “ఓట్లను సంపాదించడానికి కులపరమైన విజ్ఞప్తి సహించవచ్చు కానీ ప్రభుత్వాల నిర్ణయాలల్లో ఏ కులతత్వాన్ని సహించవద్దు” అని చెప్పే మండల్ తన ప్రభుత్వములో పరిపాలనలో ఎక్కడ కులతత్వాన్ని ప్రదర్శించకుండా పాలించాడు.1967 మార్చి 5న అతను సోషిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ ) ని స్థాపించాడు. 1967 నుండి 1970 వరకు లోక్‌సభ సభ్యునిగా ఉన్నాడు. 1972 లో శాసనసభకు తిరిగి ఎన్నికయ్యాడు. 1972 లో అప్పటి బీహార్ ముఖ్య మంత్రి పాండే మిథిలా యూనివర్సిటీ పేరుతో అందులో కింది ఉద్యోగి నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులం వారితో నింపాలనే ప్రయత్నాలని వ్యతిరేకించాడు. ఆ తర్వాత 1974 లో శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి జయప్రకాష్ నారాయణ నేతృత్వములో నడుస్తున్న అవినీతి వ్యతిరేక ఉద్యమములో పాల్గొన్నాడు. 1977 లో జనతా పార్టీ తరపున లోక్ సభకి ఎన్నికై 1979 వరకు కొనసాగాడు. ఎమర్జెన్సీ తర్వాత ఏర్పాటైన జనతా ప్రభుత్వం ఇందిరాగాంధీని డిబార్ చేయాలని అధికార పార్టీ సభ్యులు తెచ్చిన తీర్మానాన్ని మండల్ వ్యతిరేకించాడు. మండల్ తన రాజకీయ జీవితంలో సోషలిస్ట్ రాజకీయాల ఆలోచనపరుడిగా పని చేసాడు.మండల్ కమిషన్ 1978 డిసెంబరులో మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులు గల పౌర హక్కుల కమిషన్ వేసాడు దీనిని మండల్ చర్మన్ గా వ్యవహరించాడు. అతని కమిషన్ నివేదిక 1980 డిసెంబర్ 31 లో పూర్తయింది. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలలో ఇతర వెనుకబడిన తరగతుల (ఒ.బి.సి) అభ్యర్థులకు రిజర్వు సీట్లను ఒక నిష్పత్తి ప్రకారం కేటాయించాలని సిపారసు చేసాడు. కమిషన్ నివేదిక ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పరిశీలనలోకి వచ్చింది. కానీ అమలు జరగలేదు. ఒక దశాబ్దం తరువాత ప్రధానమంత్రి విశ్వనాధ్ ప్రతాప్ సింగ్ ఈ సిఫార్సులను ఆమోదించాడు.వ్యక్తిగత జీవితం అతను 1982 ఏప్రిల్ 13 న మరణించాడు. అతని భార్య సీతా మండల్. వారికి ఐదుగురు కుమారులు ఉన్నారు. వారు రవీంద్రనాథ్ యాదవ్, సచీంద్రనాథ్ యాదవ్, మణీందర్ కుమార్ మండల్, గిరీంద్రనాథ్ మండల్, జ్యోతీంద్రనాథ్ యాదవ్. అతనికి రేనూ సింగ్, వీణా మండల్ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.భారత ప్రభుత్వం 2001లో అతని గౌరవార్థం ఒక పోస్టల్ స్టాంపును విడుదలచేసింది. 2007లో స్థాపించబడిన ఒక కళాశాలలు “బి.పి.మండల్ ఇంజనీరింగ్ కళాశాల” అని నామకరణం చేసారు.

# ఉద్యోగుల రాజీనామాలపై జూమ్ సీఈవో కీలక వ్యాఖ్యలు

న్యూయార్క్ : వీడియో కమ్యూనికేషన్స్ కంపెనీ జూమ్ (జీనీఎ అఖా) తమ ఉద్యోగులను ఇక ఆఫీసుల నుంచి పనిచేయాలని ఇటీవల కోరింది. వర్క్ ఫ్రం ఆఫీస్‌కు సంబంధించి కంపెనీ ఆదేశాలతో ఇక కరోనా సమయంలో ముందుకొచ్చిన వర్క్ ఫ్రం హోం కల్చర్‌కు తెరపడినట్టేనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.వారానికి కనీసం రెండు రోజుల పాటు ఆఫీసుల నుంచి పనిచేయాలని జూమ్ కోరుతుండటంతో ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు కంపెనీలు ఉద్యోగులను తిరిగి కార్యాలయాలకు రప్పిస్తుండగా జూమ్ సైతం ఇదే బాటన రిమోట్ వర్కింగ్‌కు స్వస్తి పలుకుతున్న సంకేతాలు పంపింది. ఆఫీసుల నుంచి ఇప్పటికిప్పుడు పనిచేయడం పట్ల ఆసక్తి లేని పలువురు ఉద్యోగులు రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆఫీసుల నుంచి పనిచేయడం ఇష్టం లేని వారు రాజీనామా చేయాలనుకుంటే స్వాగతిస్తామని కంపెనీ సీఈవో ఎరిక్ యువన్ తేల్చిచెప్పారు.అలాంటి ఉద్యోగులకు అంతా మంచి జరగాలని కోరకుంటున్నానని, కంపెనీ అనుసరిస్తున్న సంస్కృతే అతిపెద్ద సమస్యని వ్యాఖ్యానించారు.

## చికిత్స పొందుతున్న కార్యకర్తను పరామర్శించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి



పెద్దకడబూరు ఆగష్టు24:౧( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం బసలదోడ్డి గ్రామానికి చెందిన ఐ టిడిపి బసలదోడ్డి క్రిష్ణ తండ్రి అనారోగ్యం తో కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్సా పొందుతున్నారు విషయం తెలుసుకున్న మంత్రాల యం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి కర్నూలు హాస్పటల్ కు వెళ్లి పరామర్శించి ధైర్యము చెప్పి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు డాక్టర్ తో మాట్లాడుతూ మంచి వైద్యం అందించాలని తెలియజేశారు అలాగే ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి యల్లారెడ్డి, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, జాలవాడి ముని తదితరులు పాల్గొన్నారు

## గోరుకల్లు రిజర్వాయర్ కు రక్షణ చర్యలు చేపట్టాలి

### నంద్యాల సిపిఐ జిల్లా నాయకులు డిమాండ్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24 విభారె న్యూస్ :-గోరుకల్లు రిజర్వాయర్. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ, నిర్వహణపై పలు అనుమానాలు ఉన్నాయని వెంటనే ప్రభుత్వ యంత్రాంగం గోరుకలు రిజర్వాయర్ పై తక్షణ రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు భయాందోళన నుండి కాపాడే ప్రయత్నం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్.రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫకృద్దీన్. ఒక ప్రకటన లో డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గోరుకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో 261.5 మీటర్ల గరిష్ట స్థాయిలో 12.44 టి.ఎం.సీ. లో నీటిని నిలువ ఉంచడానికి డిజైన్ చేసారు. రిజర్వాయర్లో నీటిని నింపే గరిష్ట స్థాయి పైన నీటి అలల తాకిడిని తట్టుకునే వెసులుబాటు కోసం రిజర్వాయర్ బండ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అందుకోసం రిజర్వాయర్ ను 265.6 మీటర్ల స్థాయిలో రివిట్మెంట్ తో కూడిన బండ్ నిర్మాణం చేపట్టడానికి ప్రాజెక్టు డిజైన్ చేసారని కానీ రిజర్వాయర్ బండ్ నిర్మాణం అసంపూర్తిగా 261 మీటర్ల వరకు మాత్రమే పాలకులు చేసారని ఆయన తెలిపారు. గోరుకల్లు ప్రాజెక్టు పరిరక్షణకు మిగిలిన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయవలసి ఉన్నప్పటికీ, ఆ నిర్మాణ పనులను జి.వో. నెం 365 తేది 8.7.2020 ద్వారా నిలుపుదల చేయడమే కాకుండా మరి 5 సంవత్సరాల వరకు నిర్మాణాలు చేపట్టకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని దుర్మార్గమైన చర్య అని అన్నారు.

## జర్నలిస్టుల దీక్షకు మద్దతు: బైరెడ్డి



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24 విభారె న్యూస్ :-. నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు విలేకరుల దీక్ష వద్దకు శుక్రవారం రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వస్తున్నారు. మహానంది మండల వార్త విలేకరి మధుపై ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అనుచరులు దాడి చేసి, మళ్ళీ విలేకరి మధుపైనే కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ గత 3 రోజులుగా ఎపియు డబ్ల్యూ జే . విలేకరుల రిలే దీక్షలు చేస్తున్నారు. 4 వ రోజు విలేకరుల దీక్షను ప్రారంభించేందుకు శుక్రవారం ఉదయం నంద్యాల జిల్లా కలెక్టరేట్ వద్దకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వస్తున్నారు.

# ఆర్ ఎస్ యు రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేస్తున్న ప్రముఖనటుడు ఆర్.నారాయణమూర్తి








కర్నూలు, ఆగష్టు 24 విభారె న్యూస్ :కర్నూలు జిల్లాలోని సెప్టెంబర్ నెల 7,8 తేదీల్లో గుంటూరులోని అంబేద్కర్ భవన్ లో జరిగే రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్ యు)రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా సిల్వర్ జూబ్లీ డిగ్రీ కాలేజ్ లో ప్రముఖ నటుడు ఆర్ నారాయణ మూర్తి చేతులమీదుగా ఆర్ ఎస్ యు రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను కాపాడుకుందాం! దేశాన్ని రక్షించుకుందాం!! అనే అంశం పైన ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సును విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.విద్యను కాపాడుకునేందుకు భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై చర్చించేందుకు సెప్టెంబర్ నెల 7,8 తేదీలలో రాష్ట్ర సదస్సు గుంటూరు వేదిక రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నామన్నార ు.ఇందులో భాగంగా మొదటి రోజు సదస్సు,రెండవ రోజు రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉంటుందన్నారు.కావున ఈ సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థిని,విద్యార్థులు,మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు శివరాం మణికంఠ ,స్థానిక విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ నందు నూతనంగా నిర్మించిన వ్యాధి నిర్ధారణ (డైగ్నోస్టిక్ సెంటర్ ) పరీక్షా కేంద్రంలో సేవలు ప్రారంభించాలి - ఏఐవైఎఫ్

కర్నూలు, ఆగష్టు 24 విభారె న్యూస్ : కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రంలో సేవలు త్వరగా ప్రారంభించి పేద ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు ఉచితంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వెంకట రంగారెడ్డి × కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ×ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బిసన్న, నగరనాయకులు చంటి, కుమార్ రాజులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాసులు బిసన్నలు మాట్లాడుతూ కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని కోట్లు వెచ్చించి నిర్మించి ఎంతో ఆర్భాటంగా మే 4 వ తేదీన అప్పటి హాస్పిటల్ సూపర్డెంట్ నరేంద్ర నాథ్ రెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారుల సమక్షంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడతల రజనీ గారి చేత ఎంతో ఆర్భాటంగా ప్రారంభించడం జరిగిందని ప్రారంభించి నాలుగు నెలలు గడుస్తా ఉన్న ఇప్పటివరకు అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించకపోవడం చూస్తూ ఉంటే పేద ప్రజల ఆరోగ్యం పట్ల ఆరోగ్య సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికార యంత్రాంగానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని వారు విమర్శించారు స్వయంగా రాష్ట్ర మంత్రిగారి ప్రారంభించిన కలర్ ప్రకటనలు ఇచ్చుకుని పత్రికా ఫోటోలకు ఫోజులు ఇచ్చారు తప్ప నిజంగా ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం లేకపోవడం దుర్మార్గమన్నారు వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రం ప్రారంభించకపోవడం వల్ల హాస్పటల్లోనే 18 వార్డుకు సంబంధించి స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్,ఎక్సరే కోసం వచ్చే వందలాదిమంది ఇరుకు ప్రదేశంలో ఒకరిని ఒకరు తోచుకుంటూ నిలబడవలసిన పరిస్థితి ఏర్పడింద న్నారు మరోపక్క 24, 33 లాబ్లో, సరైన వసతులు లేక రక్త పరీక్షల కోసం బార్లు నిలబడవలసి వస్తుందని ఇదే అదునుగా తీసుకున్న కొంతమంది ప్రైవేట్ ల్యాబ్ సెంటర్లో వాళ్లు హాస్పటల్లో వార్డ్ బాయ్స్తో కుమ్మకై వాళ్లకు పర్సంటేజీలుఇస్తూ క్యూలో నిలబడిన వారిని వారి ల్యాబ్లకు తీసుకెళ్లి ల్యాబ్ లకు ప్రభుత్వం అనుమతి లేకపోయినా రక్త పరీక్షలు నిర్వహిస్తున్నాయని ఎన్నో ఆశలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఉచిత వైద్య పరీక్షలు అందుతాయని వచ్చే పేద ప్రజలు ఇక్కడ సౌకర్యాలు లేక వారికి వైద్యం కోసం వారి జీవనాధారమైన వస్తువులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కావున అలా కాకుండా పేద రోగులకి మెరుగైన పరీక్షలు ఉచితంగా అందాలంటే నూతనంగా నిర్మించిన వ్యాధి నిర్ధారణపరీక్షకేంద్రంలోవెంటనేసేవలు ప్రారంభించాలని లేనిపక్షం లో ఏఐవైఎఫ్ గా ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# మహానంది పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 24 విభారె న్యూస్ :-ఎపియు డబ్లుజె ఆధ్వర్యంలో రిలే దీక్షలు- 3వ రోజు దీక్షలను ప్రారంభించిన సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మహానంది పాత్రికేయులపై పెట్టిన అక్రమకేసులకు నిరసనగా ఎపియుడబ్లుజె ఆధ్వర్యంలో నంద్యాల కలెక్టరేట్ ఎదుట పాత్రికేయులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 3వ రోజుకు చేరుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్షలను సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్నలు ప్రారంభించారు. వీరికి సాగునీటి సాధన సమితి నాయకులు బొజ్జా దశరథరామిరెడ్డి, సుధాకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజునాయుడు, మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లయ్యతదితరులు మద్దతు పలికారు. 3వ రోజు దీక్షలో విజయ్, బాలునాయక్, శరత్, చోటాసింగ్, నిరంజన్, హిదయతుల్ల, గోపాల్, హరి, నాగరాజు, పవన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపియుడబ్లుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం సుందర్ లాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ నేతలు పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారన్నారని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలన్నారు. ఇప్పటికైనా విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలనికోరారు.ఈ కార్యక్రమంలో ఎపియుడబ్లుజె సలహాదారు కనక రాజు, జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాష, ఆర్గనైజింగ్ కార్యదర్శి సాయివర్మ, నాయకులు రమణా రెడ్డి, ప్రదీప్, చల్లా మధు తదితరులు పాల్గొని మద్దతు పలికారు. 3వ రోజు దీక్షలను ప్రముఖ న్యాయవాది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీ రామచంద్రరావు టిడిపి నాయకులు బుగ్గరాముడులు దీక్షలను విరమింపజేశారు.

## దళారులు, ఏజెంట్ల మోస పూరిత మాటలు నమ్మవద్దు

ఎస్సై అభ్యర్థులకు సూచన చేసిన ...కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్ జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్.

కర్నూలు జిల్లా... ప్రతినిధి ఆగస్టు 24 విభారే న్యూస్రాయలసీమ రేంజ్ పరిధిలో ఎస్సై ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించి దేహదారుఢ్య (ఖఓ/ ఖఐ) పరీక్షలకు వెళ్తున్న అభ్యర్థులకు ఉద్యోగాలకు ఎంపికయ్యేలా చూస్తామంటూ మభ్య పెట్టే దళారుల మాటలు నమ్మవద్దని కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్ ఎస్పీ జి. కృష్ణకాంత్ గురువారం తెలిపారు. అధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉంటుందని పేర్కొన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని తెలిపారు.ఎలాంటి అవకవతలు జరగకుండా దేహదారుఢ్య పరీక్షలు సాంకేతికత మరియు సిసి కెమెరాల నిఘాలో ఉంటాయని అన్నారు.పోలీసు నియామక ప్రక్రియ పోలీసు అధికారుల సమక్షంలో పారదర్శకంగా , నిష్పక్షపాతంగా జరుగుతుందని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అందువల్ల అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అభ్యర్దులకు తెలిపారు. దళారుల గురించి తెలిస్తే డయల్ 100 కు గాని, దగ్గర్లోని పోలీసుస్టేషన్ లో గాని సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి కర్నూలు జిల్లా ఎస్పీ తెలిపారు.




## ప్రజలపై వేస్తున్న భారాలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 30వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సిపిఎం పార్టీ చేస్తున్న పోరాటంలో ప్రజలు భాగస్వాములు కండి - పి.నిర్మల




కర్నూలు, ఆగష్టు 24 విభారె న్యూస్ : కర్నూలు నగర కమిటీ సిహెచ్. సాయిబాబా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.నిర్మల మాట్లాడుతూ ప్రజలపై వేస్తున్న కరెంటు చార్జీలు, అధిక ధరలు, పెట్రోల్, డీజిల్ ,వంట గ్యాస్, చెత్త పన్ను, నిరుద్యోగం మొదలగు సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ దేశవ్యాప్తంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ,రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న భారాలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 30వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు దశలవారీగా ఉద్యమాన్ని చేపట్టిందని అన్నారు ఆగస్టు 30 ,31వ తేదీ కరపత్రాలు ప్రజలలో పంచుతూ సంతకాలు సేకరించాలని, సెప్టెంబర్ 1వ తేదీ సచివాలయలేదుట విద్యుత్ బిల్లులను దగ్ధం చేసి వినతి పత్రాలు ఇవ్వాలని, సెప్టెంబర్ 3 వ తేదీ నిరుద్యోగ సమస్యపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, సెప్టెంబర్ 4వ తేదీ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు ప్రజలపై వేస్తున్న బారాలకు వ్యతిరేకంగా నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని సిపిఎం చేస్తున్న ఈ పోరాటంలో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని అన్నారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ కర్నూలు న్యూ సిటీ కార్యదర్శి టీ. రాముడు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె .సుధాకర్ అప్ప. ఆర్ .నరసింహులు. నగర కమిటీ సభ్యులు, కే. అరుణ. కే. ప్రభాకర్. ఎస్ .మహమ్మద్ రఫీ. యేసు,వి.శంకర్, జే ఎం డి .ఉస్మాన్. దావీదు, రామకృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రేపు గడప గడపకు మన ప్రభుత్వము

### సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధికి సంబంధించి



పెద్దకడబూరు ఆగష్టు24: ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ పెద్దకడబూరు మండలం కల్లుకుంట (గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వము" కార్యక్రమాన్ని 25/26. తేదీన నేడు రేపు (రెండు రోజులు) కల్లుకుంట (గ్రామమును రోజు ఉదయము 07.00 గంటల నుండి ఎమ్మెల్యే వై. బాలానాగిరెడ్డి శాసనసభ్యులు, మంత్రాలయము నియోజకవర్గము కావున ఈ కార్యక్రమమునకు గ్రామ సర్పంచు, వార్డుసభ్యులు, మండల అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు జెడ్.పి.టి.సి.ఎం.పి.టి.సి.కో ఆప్టెడ్ సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు, సింగిల్ విండో అధ్యక్షులు, మండల ములోనిమండలస్థాయిఅధికారులందరు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు అందరు తప్పకుండ హాజరు కావలసినది అంటు తేలియ చేశారు...



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**